# తెలంగాణ ప్రభుత్వం

# TREIS, SC, ST & BC

## సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 2019-20 సంవత్సరమునకు 5వ తరగతిలో ప్రవేశమునకు ఉమ్మడి పరీక్ష (VTG CET-2019) ప్రాస్పెక్టస్

కేజి టూ పీ.జి. మిషన్‌లో భాగంగా బంగారు తెలంగాణ రూపొందించే క్రమంలో దళిత, గిరిజన బహుజనులలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు బంగారు భవిష్యత్తును వేయడానికి ప్రభుత్వం వంద లాదిగా గురుకులాలను స్థాపించి, సకల సౌకర్యాలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తోంది. వివిధ శాఖల ఆధ్వర్యములోని గురుకుల పాఠశాలలు విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్దుతూ 21వ శతాబ్దపు సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొనేలా తర్ఫీదు ఇస్తున్నాయి.

### వివిధ ప్రభుత్వ శాఖలు నిర్వహిస్తున్న గురుకులాల ప్రత్యేకతలు :

1. సమర్థులు, సుదీర్ఘానుభవజ్ఞులు అయిన ఉపాధ్యాయులచే బోధన
2. 24 గం॥ ఉపాధ్యాయుల పర్యవేక్షణ.
3. ITI,EAMCET, NEET లాంటి అనేక పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తూ ఉత్తమ ర్యాంకులతో ప్రతిష్ఠాత్మకమైన విద్యాసంస్థల్లో ప్రవేశాలు కల్పించుట.
4. అధిక సంఖ్యలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో MBBS,BDSలో ప్రవేశాలు పొందేలా ఉత్తమ శిక్షణ.
5. సెంట్రల్ యూనివర్శిటీలు, TISS వంటి ప్రతిష్ఠాత్మకమైన విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేలా పోటీ పరీక్షలకు వేసవి క్యాంపుల ద్వారా శిక్షణ.
6. విద్యార్థుల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి హౌస్ మాస్టర్ / హౌస్ పేరెంటు వ్యవస్థ.
7. పాఠ్యాంశాలతో పాటు సహ పాఠ్యాంశాలు, క్రీడలు మొ॥వాటిపై ప్రత్యేక శ్రద్ధ
8. శారీరక విద్య (ఫిజికల్ ఎడ్యుకేషన్) యోగాలలో శిక్షణ

9. అన్ని ప్రభుత్వ పరీక్షల్లో అత్యధిక ఉత్తీర్ణతా శాతం.

## * విద్యార్థులకు కల్పించే సౌకర్యాలు :

1. సన్నబియ్యంతో సహా అన్ని పోషక విలువలు ఉన్న చక్కటి రుచికరమైన ఆహారం అందించుట.
2. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల ఉచిత సరఫరా
3. విద్యార్థులకు స్టేషనరీ (పెన్నులు, పెన్సిల్స్, రికార్డు పుస్తకాలు, వగైరా) ఉచిత సరఫరా
4. 3 జతల స్కూల్ యూనిఫాం సరఫరా
5. పి.టి. డ్రెస్, ట్రాక్ సూట్, స్పోర్ట్స్ షూ మరియు ఇతర సౌకర్యాల కల్పన.
6. ప్లేట్, గ్లాస్, బెడ్‌షీట్, బ్లాంకెట్‌ల ఉచిత సరఫరా
7. విద్యార్థినీ, విద్యార్థులకు సబ్బుల కొనుగోలుకు పైసల పంపిణీ మొదలైనవి.
8. నెలకు 4 పర్యాయాలు చికెన్, 2 పర్యాయాలు మటన్‌తో భోజనం

*పై సౌకర్యాలు అన్ని యాజమాన్యాలలోని గురుకుల పాఠశాలల్లో అందించేందుకు ప్రభుత్వస్థాయిలో కృషిజరుగుతున్నది

## వివిధ గురుకులాల్లో సీట్ల రిజర్వేషన్స్ ఈ విధంగా ఉంటాయి.

| క్ర. సం | సంస్థ పేరు | ఎస్సీ SC | బి సి - సి BC-C | ఎస్టీ ST | బిసి BC | ఎస్సీ కన్వర్టెడ్ క్రిస్టియన్ SC-converted Christian | ఇతరులు (ఇబిసి) Other (EBC) | మైనారిటీ Minority | అనాధలు (ఆర్ఫన్) Orphans | పి.హెచ్.సి. (దివ్యాంగులు) PH-C | సైనికోద్యోగుల పిల్లలు Children of Ex-service Men |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు (232) (Tswreis) | 75% | - | 6% | 12% (ఎ,బి,సి,డి. ఇ) | 2 % | 2% | 3% | - | - | - |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 2 | గిరిజన సంక్షేమ గురుకులాలు **(87)** **(Ttwreis)** | 12% | – | 80 % | 5% | – | 3% | – | – | – | – |
| 3 | బిసి సంక్షేమ గురుకుల పాఠశాలలు **(142)** **MJPTBCW REIS** | 15% | 3 % | 6% | 71% (ఎ-20% బి-28% డి-19%ఇ-4%) | – | 2% | – | 3% | – | – |
| 4 | టి.ఆర్.ఇ. ఐ. ఎస్. గురుకుల (జనరల్) పాఠశాలలు (35) **Treis** | 15% | – | 6% | 29% | – | 41% | – | 3% | 3% | 3% |

## గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశానికి సంబంధించిన సమాచారం :

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకుల విద్యాలయాల సంస్థలచే నడుపబడుచున్న 496 గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి (ఇంగ్లీషు మీడియం - తెలంగాణ స్టేట్ సిలబస్) లో

**ప్రవేశానికి దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రవేశ పరీక్ష తేది 07-04-2019 నాడు ఉదయం 11:00 గం॥ల నుండి మధ్యాహ్నము 1:00 గం॥ వరకు**

రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయించబడిన అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించబడును.

## I) అర్హత :

### 1) వయస్సు :

ఎ) ఓ.సి. (OC) మరియు బి.సి. (BC), కులాలకు చెందినవారు 01-09-2008 నుండి 31-08-2010 లోపల పుట్టి ఉండవలెను ( అంటే 9 సం॥రాలు నుండి 11 సంవత్సరాల మధ్య వయస్సు ఉండవలెను). (9 సం॥లు నిండి ఉండవలెను కాని 11 సం॥రాలు నిండరాదు)

బి) యస్.సి. (SC) మరియు యస్.టి.ల (ST) కు చెందినవారు 01-09-2006 నుండి 31-08-2010 లోపల పుట్టి ఉండవలెను ( అంటే 9 సం॥రాలు నుండి 13 సంవతరాల మధ్య వయస్సు ఉండవలెను). (9 సం॥లు నిండి ఉండవలెను కాని 13 సం॥రాలు నిండరాదు)

సి) యస్.సి. కన్వర్టెడ్ క్రిష్టియన్స్ 11 సంవత్సరాలు దాటి 13 సం॥రాలు నిండని అభ్యర్థులు, గిరిజన (TW) సంక్షేమ గురుకులు పాఠశాలకు, టి.ఆర్.ఇ.ఐ.ఎస్ (TREIS) గురుకుల (జనరల్ ) పాఠశాలకు మరియు (BC) సంక్షేమ గురుకుల పాఠశాలకు అర్హులు కారు, వారు కేవలం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు మాత్రమే అర్హులు. వారికి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను మాత్రమే optionలో చూపబడును.

2) **ఆదాయ పరిమితి** : 2018-19 సంవత్సరానికి విద్యార్థుల తల్లిదండ్రులు (తల్లిదండ్రులు లేని పక్షంలో సంరక్షకులు) సంవత్సరాదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.1,50,000/-, పట్టణ ప్రాంతాలలో రూ.2,00,000/- మించి ఉండరాదు. సైనికోద్యోగుల పిల్లలకు ఆదాయ పరిమితి నిబంధన వర్తించదు.

3) 2018-19 విద్యాసంవత్సరంలో నిరవధికంగా ప్రభుత్వ (లేదా) ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 4వ తగరతి చదువుతూ ఉండాలి.

## II) పాఠశాలల్లో ప్రవేశము :

1) విద్యార్థుల ఎంపికకు "పాత జిల్లాను " ఒక యూనిట్‌గా పరిగణింపబడుతుంది.

2) MJPTBCWRS కొడిపల్లి పాఠశాలలో ప్రవేశమునకు గాను మత్స్యకార వృత్తికి చెందిన (31) తెలంగాణ జిల్లాలలోని అన్ని వర్గాల విద్యార్థులు అర్హులు.

3) TRSసర్వేల్ (నల్గొండ జిల్లా) రీజనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో ప్రవేశానికి, తెలంగాణలోని 31 జిల్లాలవారు అర్హులు. ఈ పాఠశాలలలో ప్రవేశానికి అభ్యర్థి ప్రతిభ, రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రవేశాలు కల్పిస్తారు.

4) జిల్లాల వారిగా ఆయా జిల్లాలో చదువుచున్న విద్యార్థులకు ప్రవేశానికి అర్హతగల గురుకుల పాఠశాలల వివరములు యాజమాన్యాల వారీగా పట్టిక (Annexure-I)లో ఇవ్వబడినవి.

## III) ప్రవేశ పరీక్ష :

A) ప్రవేశ పరీక్ష 1. తెలుగు, 2. ఇంగ్లీషు, 3. గణితము, 4. మెంటల్ ఎబిలిటీ (మానసిక సామర్థ్యం), 5. పరిసరాల విజ్ఞానములలో 4వ తరగతి స్థాయిలో 2 గం॥ల వ్యవధిలో 100 మార్కులకు అబ్జెక్టివ్ టైపులో ఉంటుంది (తెలుగు-20, ఇంగ్లీషు-25, గణితము-25, పరిసరాల విజ్ఞానము-20 మరియు మెంటల్ ఎబిలిటి-10 మార్కులతో).

B) (OMR)ఓ.యం.ఆర్. షీట్‌లో జవాబులు గుర్తించవలెను (Bubbling).

C ) విద్యార్థులకోసం నమూనా ప్రశ్నాపత్రము మరియు నమూనా ఓ.యం.ఆర్. జవాబు పత్రములు పట్టిక (Annexure-II) మరియు పట్టిక (Annexure-III) నందు ఇవ్వబడినవి.

D ) ప్రవేశ పరీక్ష ప్రశ్నపత్రము తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలలో ఉంటుంది.

## IV) పరీక్ష కేంద్రాలు :

జిల్లా కేంద్రాలలో సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారిచే నిర్ణయించబడిన పరీక్ష కేంద్రాలలో వారి సహకారం, పర్యవేక్షణలో పరీక్ష నిర్వహించబడును.

## V) పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపిక విధానం :

1) ప్రవేశ పరీక్షలో ప్రతిభ (Merit in Test)

2) రిజర్వేషన్ ప్రకారం (ఆయా సంస్థల నియమాల ప్రకారం)

3) స్థానికత

4) ప్రత్యేక కేటగిరి, (మైనారిటీలు / అనాధ బాలబాలికలు / సైనికోద్యోగుల పిల్లలు)

5) విద్యార్థుల ఎంపికలో సమానమైన మార్కులు ఒకరికంటే ఎక్కువమందికి వచ్చినప్పుడు, పుట్టినతేది, గణితంలో మార్కులు, పరిసరాల విజ్ఞానంలో పొందిన మార్కులను ఒకటి తర్వాత ఒకటి వరుసగా పరిగణనలోకి తీసుకొని ర్యాంకు నిర్ధారిస్తారు.

6) ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ (దివ్యాంగులు), సైనికోద్యోగుల పిల్లలకు సంబంధించిన రిజర్వేషన్‌లు ఆయా కులానికి చెందిన రిజర్వేషన్ కోటాలోనే ఉంటుంది.

7) ఏదేని ఒక రిజర్వేషన్ కేటగిరిలో అభ్యర్థులు లేనియెడల, అట్టి రిజర్వేషన్ ఖాళీలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం తదుపరి రిజర్వేషన్ కేటగిరి అభ్యర్థులకు కేటాయిస్తారు.

8) ప్రత్యేక కేటగిరీలకు సంబంధించిన (అంగవైకల్య, అనాథ, సైనికోద్యోగుల పిల్లలు) ఖాళీలు మిగిలినచో అట్టి ఖాళీలను మెరిట్ ప్రాతిపదికన ప్రభుత్వ సూచనల ప్రకారం కేటాయిస్తా రు.

9) ఎంపికైన అభ్యర్థులు ప్రవేశానికి ఏ కారణం చేతనైనా అర్హులు కానిచో, అట్టి ప్రవేశాన్ని నిరాకరించుటకు ప్రధాన కన్వీనర్ గారికి అధికారం ఉంది.

## VI) దరఖాస్తు చేయు విధానం :

1) అభ్యర్థులు పై అర్హతలు పరిశీలించుకొని సంతృప్తిచెందిన తరువాత http:/tgcet.cgg.gov.in సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా ప్రాథమిక వివరాలు- అనగా

1. అభ్యర్థిపేరు, 2. పుట్టిన తేది, 3. మొబైల్ నెంబరు (ఖచ్చితముగా తల్లిదండ్రులదే ఇవ్వాలి నెట్ సెంటర్‌ది ఇవ్వకూడదు), 4. సంబంధిత జిల్లా పేరు, 5. ఆధార్ కార్డ్ నెంబరు నమోదు చేసి మరియు రూ.100/- (వంద రూపాయలు) నెట్ బ్యాంకింగ్ / క్రెడిట్ కార్డ్ / డెబిట్ కార్డ్ ద్వారా చెల్లించిన తరువాత ఒక రిఫరెన్స్ ఐడి నెంబరు ఇవ్వబడుతుంది. వెంటనే దరఖాస్తు ఫారం కనపడుతుంది. ఆ ఫారంలో అన్ని వివరాలు నింపాలి. **పరీక్ష తేదికి 10 రోజుల ముందు నుంచి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.** ఒక విద్యార్థి కోసం నమోదు చేయబడిన మొబైల్ నెంబరుతో మరో విద్యార్థి దరఖాస్తు స్వీకరిచబడదు.

2) ఏ కారణంచేతనైనా (కరెంట్ పోవడం / సిస్టమ్ పనిచేయకపోవడం మొదలగునవి) వెంటనే దరఖాస్తు నింపలేనియెడల ఆ తరువాత ఆన్‌లైన్ చివరి తేది లోపల ఎప్పుడైనా దరఖాస్తు రిఫరెన్స్ ఐడి నెంబర్, పుట్టిన తేదీ వివరాలతో దరఖాస్తు నింపి హాల్ టికెట్ పొందవచ్చును.

3) రిఫరెన్స్ ఐడి నెంబర్ పొందినంత మాత్రాన దరఖాస్తు చేసుకున్నట్లు కాదు. అది కేవలం దరఖాస్తు రుసుము చెల్లించినట్లు తెలియజేయు నంబరు మాత్రమే.
దరఖాస్తు నింపనట్లయితే, హాల్‌టికెట్ డౌన్‌లోడ్ కాదు. హాల్‌టికెట్ లేనట్లయితే పరీక్షకు ఏ సెంటర్‌లోనూ అనుమతించబడరు.

4) గడువు : ఆన్‌లైన్ ద్వారా తేది : 18-02-2019 నుండి 10-03-2019 వరకు దరఖాస్తు చేసుకోవచ్చును.

5) ఆన్‌లైన్‌లో దరఖాస్తును నింపిన తరువాత హాల్ టికెట్‌ను పరీక్ష తేదికి 10 రోజుల ముందు నుండి డౌన్‌లోడ్ అవుతుంది, నింపిన దరఖాస్తు ప్రింట్ కాపీని, హాల్‌టికెట్‌ను ప్రింట్ తీసుకొని భద్రపరుచుకోవలెను.

6) నమూనా దరఖాస్తు ఫారం పట్టిక (Annexure-IV)లో ఇవ్వబడినది. దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా నింపడానికి ముందుగా నమూనా దరఖాస్తును నింపుకొని ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటోను కూడా తీసుకొని వెళ్ళాలి. ఫోటోను స్కాన్‌చేసి ఆన్‌లైన్‌లో చూపిన విధముగా అప్‌లోడ్ చేయవలెను. ఫోటో క్రింద విద్యార్థి యొక్క సంతకాన్ని స్కాన్‌చేసి ఆన్‌లైన్‌లో చూపిన విధముగా అప్‌లోడ్ చేయవలెను.

7) దరఖాస్తు చేయు సమయానికి అభ్యర్థి కుల ధృవీకరణ, పుట్టినతేది ధృవీకరణ మొదలగు పత్రాలు (ఒరిజినల్) పొందియుండాలి. ఒకవేళ దరఖాస్తు సమయానికి లేని యెడల అట్టి వారు పైన తెలిపిన ధృవీకరణ పత్రాలు ప్రవేశ సమయానికల్లా పొంది యుండవలెను. ధృవపత్రాల ఒరిజినల్స్ ప్రవేశ సమయంలో తప్పక సమర్పించాలి. లేనియెడల విద్యార్థి ఎంపిక రద్దు చేయబడును, ప్రవేశము కల్పించబడదు.

8) ఆన్‌లైన్‌లో కాక నేరుగా గురుకుల విద్యాలయాల సంస్థలకు గాని, గురుకుల పాఠశాలలకు గాని పంపిన దరఖాస్తులు పరిశీలించబడవు. అట్టి అభ్యర్థులను పరీక్షకు అనుమతించరు.

## G) <u>దరఖాస్తు నింపుటలో అభ్యర్థులకు కొన్ని ముఖ్య సూచనలు :</u>

1) దరఖాస్తును ఆన్‌లైన్‌లో నింపడానికి ముందుగా నమూనా దరఖాస్తును నింపుకోవాలి.

2) పాస్‌పోర్ట్ సైజు ఫోటో (4.5CM X 1.5CM)ను, విద్యార్థి సంతకంతో సిద్ధంగా వుంచుకోవాలి.

3) దరఖాస్తును నింపునపుడు అభ్యర్థి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయవలెను.

4) దరఖాస్తు నింపుటలో జరుగు పొరపాట్లకు అభ్యర్థి యొక్క తల్లిదండ్రులు (లేదా) సంరక్షకుదే పూర్తి భాద్యత. TSWREIS, TTWREIS, MJPTBCWREIS, TREIS మరియు CGG ఎటువంటి భాద్యత వహించవు.

5) తదుపరి ఏ విధమైన మార్పులు చేయబడవు.

6) ఒకసారి దరఖాస్తు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన తరువాత ఎలాంటి మార్పులకు అవకాశము లేదు. కావున దరఖాస్తు అప్‌లోడ్ చేయుటకు ముందే అన్ని వివరములు సరిచూసుకోవలెను.

7) ప్రవేశ పరీక్షకు హాజరైనంత మాత్రాన ప్రవేశమునకు అర్హులుకారు.

8) ఫోన్ నెంబరు ఖచ్చితంగా తల్లిదండ్రులలో ఒకరిది ఇవ్వాలి. (నెట్ సెంటర్‌ది ఇవ్వరాదు)

9) జిల్లాల పట్టిక (Annexure-V) ఇవ్వబడినది. దీని ప్రకారమే పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయబడుతాయి.

NOTE: 1. ఏ సమయంలోనైనా అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా అవసరమైన మార్పులు చేయుటకు / రద్దు చేయుటకు సంపూర్ణ అధికారము ప్రధాన కన్వీనర్‌కు కలదు. ఒక పరీక్ష కేంద్రానికి కేటాయించబడిన అభ్యర్థి వేరొక్క పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయడానికి అనుమంతిచబడరు.

2. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రములోనే పరీక్ష వ్రాయవలెను (అట్లు కాక వేరే పరీక్షా కేంద్రములో వ్రాసిన యెడల వారి జవాబు పత్రాలు పరిశీలించబడవు.) పరీక్షా కేంద్రం మార్పు కోసం అభ్యర్థనలు పరిశీలించబడవు.

Sd/-

Dr.R.S. Praveen Kumar, I.P.S

సెక్రటరీ, టిఎస్‌డబ్లుఆర్ఇఐఎస్ /

ప్రధాన కన్వీనర్, VTG CET-2019

## 10 పాత జిల్లాల వివరాలు

| క్రమ సంఖ్య | పాత జిల్లా కోడ్ | పాత జిల్లా పేర్లు | కొత్త జిల్లా పేరు | కొత్త జిల్లా కోడ్ |
|---|---|---|---|---|
| 1 | 1901 | ఆదిలాబాద్ | ఆదిలాబాద్ | 1 |
| 2 | | | కొమరంభీమ్ | 2 |
| 3 | | | మంచిర్యాల్ | 3 |
| 4 | | | నిర్మల్ | 4 |
| 5 | 1902 | కరీంనగర్ | జగిత్యాల | 5 |
| 6 | | | కరీంనగర్ | 6 |
| 7 | | | పెద్దపల్లి | 7 |
| 8 | | | రాజన్న సిరిసిల్ల | 8 |
| 9 | 1903 | ఖమ్మం | భద్రాద్రి కొత్తగూడెం | 9 |
| 10 | | | ఖమ్మం | 10 |
| 11 | 1904 | వరంగల్ | జనగాం | 11 |
| 12 | | | జయశంకర్ భూపాలపల్లి | 12 |
| 13 | | | మహబూబాబాద్ | 13 |
| 14 | | | వరంగల్ (రూరల్) | 14 |
| 15 | | | వరంగల్ (అర్బన్) | 15 |
| 16 | 1905 | మహబూబ్‌నగర్ | జోగులాంబ గద్వాల్ | 16 |
| 17 | | | మహబూబ్‌నగర్ | 17 |
| 18 | | | నాగర్‌కర్నూల్ | 18 |
| 19 | | | వనపర్తి | 19 |
| 20 | 1906 | హైదరాబాద్ | హైదరాబాద్ | 20 |
| 21 | 1907 | రంగారెడ్డి | మేడ్చల్ | 21 |

| | | | | |
|---|---|---|---|---|
| 22 | | | రంగారెడ్డి | 22 |
| 23 | | | వికారాబాద్ | 23 |
| 24 | 1908 | మెదక్ | మెదక్ | 24 |
| 25 | | | సంగారెడ్డి | 25 |
| 26 | | | సిద్దిపేట్ | 26 |
| 27 | 1909 | నల్గొండ | నల్గొండ | 27 |
| 28 | | | సూర్యాపేట్ | 28 |
| 29 | | | యాదాద్రి | 29 |
| 30 | 1910 | నిజామాబాద్ | కామారెడ్డి | 30 |
| 31 | | | నిజామాబాద్ | 31 |